జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 7 ఏప్రిల్ 2026 పేజీలు : 14




2 లో..

## దేశాభివృద్ధికి బీజేపీనే శ్రీరామరక్ష

### హింస మరియు లైంగిక వేధింపులు

# అరికట్టడానికే భరోసా సెంటర్



2 లో..

డిజిపి శివధర్ రెడ్డి భరోసా సెంటర్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డి.జి.పి శివధర్ రెడ్డి,అడిషనల్ డి.జి.పి మహేష్ భగవత్.



## ప్రజావాణి ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని,నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు

2 లో..



## ఈ నెలాఖరు లోగా డబుల్ బెడ్ రూమ్‌ల ఇళ్ల పంపిణీ

**– ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, కలెక్టర్ చంద్రశేఖర్**

మరమ్మతుల పూర్తి చేసి పంపిణీకి సిద్ధం చేయాలంటూ అధికారులకు ఆదేశాలు

8 లో..

### రబీ ధాన్యం కొనుగోలుకు

# కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్

**ధాన్యం సేకరణలో సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 99634 0 7064 కు తెలియజేయాలి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి);**

2025- 26 రబీ ధాన్యం సేకరణ ప్రారంభమైనందున ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 9963407064 నెంబర్ కు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ఆయన జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో రబీ ధాన్యం కొనుగోలుపై ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రబీలో రైతులు పండించిన ధాన్యానికి క్వింటాలకు గ్రేడ్ “ఏ” రకానికి 2389/- రూపాయలు, సాధారణ రకానికి 2369/- రూపాయల కనీసం మద్దతు ధరను ప్రకటించిందని, ఇదే కాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాల్ కు 500/- రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు...మిగతా 2లో



# దేశాభివృద్ధికి బీజేపీనే శ్రీరామరక్ష

ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**కోదాడ టౌన్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):**

భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో మండల అధ్యక్షులు గాదరి పుల్లారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు బోలిశెట్టి కృష్ణయ్యలు హాజరై జండా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పాలనలోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మోడీ పాలనలో భారతదేశం ప్రపంచంతో పోటీపడి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని దేశానికి బిజెపి పార్టీ శ్రీరామరక్ష అని అన్నారు. బిజెపితోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఓరుగంటి పురుషోత్తం , ఎరగని రాధాకృష్ణ , కటగోజు నాగేంద్ర చారి , మండల సీనియర్ నాయకులు భూమా శ్రీనివాస్ , మండల ఉపాధ్యక్షుడు పూర్ణయ్య, మండల కోశాధికారి బైతు శ్రీరాం మూర్తి, గుండెపంగు సైదులు,బూత్ అధ్యక్షులు మల్లయ్య, బంగారయ్య, శీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట కలెక్టరేట్ ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని,నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.రాష్ట్ర స్థాయి గ్రీవెన్స్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలోభాగంగా కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ప్రతి కార్యాలయంలోని ఫైల్స్ అన్ని సక్రమంగా ఉంచుకోవాలని,ప్రతి కార్యాలయ సిబ్బంది అటెండెన్స్ తప్పనిసరిగా ఫేస్ రికగ్నేషన్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు.కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయంలో ఫైల్స్ సరిగా లేకపోయినా,శుభ్రంగా ఉండని కార్యాలయాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబందించి 28 దరఖాస్తులు, మున్సిపాలిటీ 6, డిఆర్డిఏ 4, డిపిఓ 4, మిగిలిన 20 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని తెలిపారు.మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామరావు, సీఈఓ జడ్పీ శిరీష, ఆర్డీవో వేణు మాధవరావు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం కొనుగోలు కు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్

## ధాన్యం సేకరణలో సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 99634 0 7064 కు తెలియజేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకురావాలని, దాన్యంలో ఎలాంటి తాలు,తరుగు, తేమ వంటివి లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలతో పాటు, టార్పాలిన్లు, అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ధాన్యం అమ్మకంలో సమస్యలుంటే పైన పేర్కొన్న కంట్రోల్ రూమ్ కు ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని ఆయన రైతులకు సూచించారు.

ఫిర్యాదుల విభాగానికి వచ్చే ఫోన్ నెంబర్లు అన్నింటిని రికార్డు రూపంలో నమోదు చేయాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే వెంటనే అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని, కంట్రోల్ రూమ్ లో 24 గంటలు విధులు నిర్వహించే విధంగా




సిబ్బందికి విధులు కేటాయించాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రాంపతి తదితరులు ఉన్నారు.

# హింస మరియు లైంగిక వేధింపులు అరి కట్టడానికే భరోసా సెంటర్.. డిజిపి శివధర్ రెడ్డి

## భరోసా సెంటర్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డి.జి.పి శివధర్ రెడ్డి,అడిషనల్ డి. జి.పి మహేష్ భగవత్.



**భువనగిరి,ఏప్రిల్ 6**

(ప్రజాజ్యోతి)సోమవారం రోజు భువనగిరి పట్టణంలో, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అక్షాంక్ష్, యాదవ్ లతో కలిసి తెలంగాణ,రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి,అడిషనల్ డీజీపీ (లాఅండ్ ఆర్డర్) మహేష్ ఎం. భగవత్ భరోసా సెంటర్‌ను ప్రారంభించారు.ఈసందర్భంగా వారు,మాట్లాడుతు భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి,మరియు ఆపదకు లోనైన వారిని పోలీస్ స్టేషన్ లకు ఆసుపత్రులకు దూరంగా సురక్షి తమైన,వాతావరణం లో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయని హింస మరియు లైంగిక వేధింపులకు గురైన పిల్లలు స్త్రీ లు మరల ఇటువంటి బారిన పడకుండ చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం అని అన్నారు.ఏదైనా అత్యవసర సహాయం కావాలంటే వెంటనే 1098, మరియు 100కు కాల్ చేయాలనీ అన్నారు అనంతరం అనంతరం, డి.జి.పి జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి,మాట్లాడుతూ.పోలీస్,శాఖకు ప్రస్తుతం సైబర్ క్రైమ్స్,డ్రగ్స్ వంటి సవాళ్లు పెరుగు తున్న, నేపథ్యంలో వాటిని సమర్థ వంతంగా ఎదుర్కోవడంలో పోలీస్,అధికారులు ముందుం డాలని సూచిం చారు.ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణలో మరింత, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా పోలీస్, శాఖకు సంబంధించిన జిల్లా పోలీస్,కార్యాలయాన్ని ప్రారంభించారు.అలాగే రూరల్ పోలీస్ స్టేషన్ లో పూల మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ అక్షంక్ష్ యాదవ్ అడిషనల్,ఎస్పీ లక్ష్మీ నారాయణ డి ఎస్పీ రవీందర్ యాదవ్ చౌటుప్పల్ డి ఎస్పీ పటోళ్ల మధుసుధన్ రెడ్డి పట్టణ మరియు రూరల్ ఇన్స్పెక్టర్ లు రమేష్ చంద్రబాబు,సబ్ ఇన్స్పెక్టర్ లు లక్ష్మీనర్సయ్య,అనిల్, లక్షి నారాయణ,జిల్లా పోలీస్ ఉన్నతా ధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దాతల సహకారం అవసరం

### తొగరాయి పాఠశాలకు రూ. 6 వేల విలువైన గ్యాస్ పొయ్యి వితరణ

### దాత మదన్మోహన్ రావును సన్మానించిన ఎంఈఓ, సర్పంచ్

**కోదాడ రూరల్, ఏప్రిల్ 06( ప్రజాజ్యోతి) :**

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు దాతలు ముందుకు రావాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ కోరారు. సోమవారం మండల పరిధిలోని తొగరాయి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో శ్రీ పగిడిమర్రి మదన్మోహన్ రావు గారు తన స్వంత ఖర్చులతో సుమారు రూ. 6,000 విలువైన గ్యాస్ సిలిండర్ మరియు పొయ్యిని పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాతను గ్రామ సర్పంచ్ మరియు



విద్యాశాఖ అధికారులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భౌతిక వనరులు కల్పించడంలో దాతల పాత్ర కీలకమన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న 'బడిబాట' కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాల అవసరాలను గుర్తించి స్పందించిన మదన్మోహన్ రావును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.పాఠశాలకు గ్యాస్ స్టౌవ్ అందించిన దాత పగిడిమర్రి మదన్మోహన్ రావును ఎంఈఓ సలీం షరీఫ్, గ్రామ సర్పంచ్ లిక్కి గురువమ్మ వెంకటయ్య శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. భాస్కరరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి కుమారి, ఉపాధ్యాయులు ఉమాదేవి, పి. అంకులయ్య, జి. గోపి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కార్యదర్శుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొమ్ము అరుణ్.

**నాగారం ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న కొమ్ము అరుణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు ఈ శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు పి మధుసూదన్ రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కు రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో వారి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని అన్నారు. కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.



# స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

### మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు

### కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):**

స్వర్ణ భారతి ట్రస్ట్ సభ్యులు పేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి లు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు రాయపూడి వెంకటనారాయణ సౌజన్యంతో వారి తల్లిదండ్రులు రాయపూడి నాగేశ్వరరావు, ఉదయలక్ష్మి, కూతురు హిమబిందు ల జ్ఞాపకార్థం యశోద హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న జీవనశైలి వల్ల వస్తున్న అనారోగ్య సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల నిరుపేదలకు ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవను ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం కూతురు జ్ఞాపకం వచ్చి బాధపడుతున్న రాయపూడి వెంకటనారాయణ ను మున్సిపల్ చైర్ పర్సన్, డిఎస్పీలు ఓదార్చి ధైర్యం కల్పించారు. ఈ శిబిరంలో దాదాపు 400 మందికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డీ ఎకో మరియు





థైరాయిడ్ పరీక్షలు, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు, కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నీలా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చారుగండ్ల ప్రవీణ, రాజశేఖర్, స్థానిక కౌన్సిలర్ మాలోత్ చైతన్య నాయక్, 8వ వార్డు కౌన్సిలర్ రామిశెట్టి ఉదయశ్రీ, హరిప్రసాద్,సైదా నాయక్, సభ్యులు కాలంగి వెంకటేశ్వర్లు, బుజ్జయ్, జగనీ ప్రసాద్, వెంపటి ప్రసాద్, బండారు శ్రీనివాసరావు, సాయి, హెచ్ఎం నిగిడాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట కలెక్టరేట్ ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)**

:తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నెల 11న నల్గొండలో నిర్వహించనున్న ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో ఈ నెల 11న నిర్వహించే ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు.రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ చేపట్టిన ఇన్నోవేషన్ పంచాయితీ కార్యక్రమం ఈ నెల 11న నల్గొండ ఐటి టవర్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నల్గొండ, సూర్యాపేట,యాదాద్రి జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమం అవిష్కర్తలకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు ఇన్నోవేషన్ పంచాయితీ ప్రత్యేక వేదికగా నిలుస్తుందన్నారు.పరిశ్రమల ఏర్పాటుపై సందేహాలున్న రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణులతో సలహాలు అందించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న ఆవిష్కర్తలకు వనరులు ఉండేలా స్పష్టమైన సహాయాన్ని అందించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు నిపుణులతో చర్చించవచ్చని, వ్యాపారం సవాళ్ళను అక్కడిక్కక్కడే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.జిల్లాల నుండి ఔత్సాహిక వ్యవస్థాపకులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా పరిషత్ సీఈవో శిరీష, రెవెన్యూ డివిజన్ అధికారి వేణుమాధవరావు,సిపిఓ కిషన్,సిఎఫ్ఓ సతీష్,ఈడియం అమిద్,స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ప్రణయ్,అధికారులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):**





సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కుప్పిరెడ్డి గూడెంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హన్మంతరెడ్డి రెడ్డితో కలిసి ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలన్నారు. మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైస్సార్, ఆర్డీఆర్ ఆలోచన మేరకు ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదన్నారు. అందుకోసం సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మరలా మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ. షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలి, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు వెంకటి శేఖర్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, శ్రీదండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, చెంచల నిఖిల్, వెక్కంటి వెంకట్ రెడ్డి, కనుకు వెంకన్న, ఆదిమల్ల కృష్ణ, కనుకు రేణుక, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మందాడి వెంకట్ రెడ్డి, నిర్వాహకులు రమణ, ఉప్పమ్మ, సునంద,కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర జీవనం కోసం సురక్షితమైన ఆహారం తీసుకోవాలి

**డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):**



ప్రజలు ఆరోగ్యకరమైన జీవనం కోసం సురక్షిత ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఆరోగ్య భద్రతా విభాగం సూర్యాపేట ఆధ్వర్యంలో వాక్ థాన్ ను జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు నందు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆహార భద్రత, ఆరోగ్యమే మహాభాగ్యం వంటి నినాదాలతో కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ బిల్డింగ్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. సురక్షితమైన,పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. ఆ సురక్షిత ఆహారం వల్ల ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఆహారం త్వరగా పాడవ్వడం వల్ల జాగ్రత్తలు మరింత అవసరమని సూచించారు. ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, శీతల పానీయాలను తీసుకోకుండా కొబ్బరి బొండాలను తీసుకోవాలని అన్నారు. పాకెట్ల ద్వారా లబించే ఆహారాలు, తినుబండరాలు తినేముందు గడువు తేదీని పరిశీలించాలని సూచించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి. ప్రభాకర్ మాట్లాడుతూ పలు జాగ్రత్తలు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఏదైనా ఆహార సంబంధిత ఫిర్యాదులు ఉంటే సమీప ఆరోగ్య అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి నర్సింహారావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ జి. చంద్రశేఖర్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అద్యక్షులు అన్నం రామకృష్ణా రెడ్డి, కార్యదర్శి పోల నర్సింహారావు, వి సంజీవ్ రెడ్డి, సత్తెయ్య, మత్స్యగిరి, మోతిలాల్, ఐజికే శర్మ, కృష్ణమూర్తి, ఉమేశ్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రభుత్వ, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, పారా మెడికల్ కళాశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 50 కిలోల బియ్యం అందజేత

**మున్సిపల్ కౌన్సిలర్ జూకంటి సంపత్**

**ఆలేరు ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ 11వ వార్డు లో ఎలగల శ్రీనివాస్ ఆరోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను 11వ వార్డు కౌన్సిలర్ జూకంటి సంపత్ సోమవారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొన్ని మల్లేష్, నాయకులు రఫీ, రాజు, సిద్ధులు భార్గవ్ నవీన్ చందు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బిజెపి జెండా ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదుల**



**అడ్డ గూడూరు ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు బిజెపి జెండాను ఎగరవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ జన సంగ్ నుంచి 1980 ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ,దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్ పెయి,ఎల్కే అద్వానీ ఆధ్వర్యంలో బిజెపి గా అవతరించిందన్నారు ఇద్దరు ఎంపీలతో మొదలుకొని ఇప్పుడు మూడోసారి అధికారంలో బిజెపి రావడం జరిగిందని, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. బిజెపితోనే దేశ అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారుఈ కార్యక్రమంలో కూరాకుల అరుణ,లింగాల శ్యాంసుందర్ రెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు,సోమిరెడ్డి, దేశ బోయిన నాగరాజు, నర్సిరెడ్డి,కొత్తోజు నవీన్ కుమార్, లింగాల నరసింహ గౌడ్,కూరాకుల యాదగిరి,కేశబోయిన యాకస్వామి,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత బంధు నిధుల తక్షణ గ్రౌండింగ్‌కు కలెక్టర్ ఆదేశాలు

**మోత్కూర్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మరియు మోత్కూర్ మండలాలలో రెండవ విడత దళిత బంధు పథకం అమలులో భాగంగా లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటికే జమ అయిన రూ. 3 లక్షలతో పాటు మిగతా రూ. 7 లక్షలను కలిపి తక్షణమే గ్రౌండింగ్ చేసి లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పల్లపల్లి మహేంద్రనాథ్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ లబ్ధిదారులతో కలిసి కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సమస్యలను వివరించగా, స్పందించిన కలెక్టర్ వెంటనే గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు చెడిపల్లి రఘుపతి, బంగారయ్య, అంజయ్య, మహేందర్, కూరెళ్ల రమేష్, బాలెంల నరేందర్, జిల్లా శివాజీ, జక్కుల గిరి, ఇటీకాల సుధాకర్, కూరెళ్ల మహేష్, కూరెళ్ల నాగరాజు, రుద్రపల్లి గణేష్, బండి వెంకన్న, సూరారం రాజు, ముక్కెర్ల రమేష్, మెంట ఎల్లయ్య, చెడిపెల్లి ఆనంద్, కడియం స్వామి తదితరులు పాల్గొన్నారు.



# నళ్ళబండగూడెం ఘర్షణ కేసులో పదేళ్ల తర్వాత వెలువడిన కీలక తీర్పు

## ఇరువర్గాలలోని పది మందికి జైలు శిక్ష మరియు జరిమానా తీర్పు వెలువరించిన కోదాడ మొదటి అదనపు న్యాయమూర్తి

కోదాడ రూరల్, ఏప్రిల్ 6. ప్రజాజ్యోతి: మండల పరిధిలోని నళ్ళబండగూడెం గ్రామంలో గతంలో జరిగిన ఒక వర్గ పోరు కేసులో కోదాడ మొదటి అదనపు న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. గ్రామంలో అశాంతికి కారణమై, ఘర్షణలకు దిగిన ఇరువర్గాలకు చెందిన పది మందిని దోషులుగా తేల్చుతూ న్యాయమూర్తి మహమ్మద్ ఉమర్ శిక్షలు ఖరారు చేశారు. సుదీర్ఘ కాలం పాటు సాగిన ఈ కేసు విచారణ సోమవారంతో ఒక కొలిక్కి వచ్చింది.రెండు వేల పదిహేడు జూలై నెలలో నళ్ళబండగూడెం గ్రామంలో కలకుంట రంగయ్య వర్గానికి మరియు కలకుంట సర్వయ్య వర్గానికి మధ్య పాత కక్షల నేపథ్యంలో తీవ్రస్థాయిలో ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో దాడులు చేసుకోవడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనపై కలకుంట కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదుతో ఒక కేసు, కలకుంట వెంకటరాములు ఇచ్చిన ఫిర్యాదుతో మరొక కేసును అప్పటి ఎస్ఐ విజయ ప్రకాష్ నమోదు చేశారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఇటువంటి చర్యలపై పోలీసులు పకడ్బందీగా విచారణ చేపట్టారు.పోలీసులు సేకరించిన ప్రాథమిక సాక్ష్యాధారాలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం నేర తీవ్రతను బట్టి శిక్షలు విధించింది.

**మొదటి కేసులో:**

కలకుంట రంగయ్య వర్గానికి చెందిన ఆరుగురు సభ్యులకు ఒక్కొక్కరికి రెండు సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు, రెండు వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో శిక్షా కాలం మరింత పెరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది.

**రెండవ కేసులో:**

కలకుంట సర్వయ్య వర్గానికి చెందిన నలుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

**?సమిష్టి కృషితో దక్కిన శిక్ష:**

ఈ కేసులో ప్రభుత్వం తరపున ప్రాసిక్యూషన్ విభాగం ప్రతినిధులు గౌస్ పాషా మరియు కళ్యాణిలు బలమైన సాక్ష్యాలను కోర్టు ముందు ప్రవేశపెట్టారు. నేరస్తులు తప్పించుకోకుండా పక్కా ఆధారాలతో వాదనలు వినిపించడంలో వీరు కీలక పాత్ర పోషించారు. వీరికి కోర్టు కానిస్టేబుల్ పల్లా నరేష్ పూర్తిస్థాయిలో సహకారం అందించారు.

కోదాడ రూరల్ ఎస్ఐ ప్రకటన:

తీర్పు అనంతరం కోదాడ రూరల్ ఎస్ఐ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే శిక్ష తప్పదని ఈ తీర్పు ద్వారా మరోసారి రుజువైందని పేర్కొన్నారు. ప్రజలు ఘర్షణలకు స్వస్తి చెప్పి శాంతియుత వాతావరణంలో జీవించాలని కోరారు. కేసు విచారణలో చురుగ్గా పాల్గొని నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని మరియు న్యాయవాదులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# పత్తి రైతు ఆత్మ హత్య



**నార్కట్ పల్లి, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి):**

పత్తి రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం ఏనుగుల దొరి గ్రామానికి చెందిన మహేశ్వరం సుధాకర్ ఐదు ఎకరాలు పత్తి పంట సాగు చేశాడు. అప్పులు తీర్చే మార్గం లేక ఆదివారం రాత్రి 11 గంటల 50 నిమిషాల సమయంలో వ్యవసాయ క్షేత్రంలోని బావి వద్ద ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి మాస్కులు పంపిణీ

**మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్**



**ఆలేరు ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మెయిన్ రోడ్ కి ఇరువైపుల వ్యాపారస్తులకు పాదాచార్లకు వాహనదారులకు మున్సిపల్ సిబ్బందికి సోమవారం మాస్కులు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**నాగారం ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి.**

ఫణిగిరి గ్రామం, చెనపురం తండాకు చెందిన లకావత్ రంగన్న తల్లి లకావత్ బుచ్చమ్మ ఇటీవల మరణించగా, వారి కుటుంబానికి ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బొంకూరు మల్లయ్య, ఉపాధ్యక్షులు ఎస్కే రఫీ, కార్యదర్శి ఎర్ర రవికాంత్, ప్రధాన కార్యదర్శి గాజుల సురేష్, అనపర్తి ఉప్పలయ్య, మామిడి కృష్ణయ్య, దాసరి కనకయ్య, వేము వీరస్వామి, షేక్ ఖాసిం, బర్లా నాగేష్, గోడిశాల అనిల్, మాగీ ఐలయ్య, కల్లట్లపల్లి సూరయ్య, తిగుళ్ల యాదగిరి, కేశగల రామస్వామి, ముదిగొండ జయరాజ్, బొంకూర్ ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి, భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొండమల్లేపల్లిలో ఘనంగా జెండా ఆవిష్కరణ

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొండమల్లేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు భూతరాజు భరత్ కుమార్ గారి నాయకత్వంలో స్థానిక చౌరస్తాలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్, నల్గొండ మాజీ పార్లమెంట్ కన్వీనర్ కేతావత్ లాలూ నాయక్ గారు, నక్క వెంకటేశ్ యాదవ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇద్దరితో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ ఈరోజు ప్రపంచంలోనే అతి పెద్ద జాతీయ పార్టీగా ఎదిగిందని



తెలిపారు.వ్యక్తిగంటే పార్టీ ముఖ్యమని, పార్టీ కంటే దేశం ముఖ్యం అనేది బీజేపీ ప్రధాన సిద్ధాంతమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జంగిటి మల్లేష్ యాదవ్ గారు, యువమోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నెల్లిగంటి గోపి గారు, సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్య, గంట శీను, చందు నాయక్, వశ్య నాయక్, గణేష్, భరత్, జనార్ధన్, దేవేందర్, యశ్వంత్, రమేష్ నాయక్, చందు, ఉదయ్, నాగ మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళలో అతి వేగ ప్రయాణముతో బైక్ అదుపు తప్పి ఒకరు మృతి చెందరాని తెలిపిన ఎస్ఐ నవీన్ కుమార్

**అనంతగిరి ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

అనంతగిరి పోలీస్ స్టేషన్లో ఒక వ్యక్తి అతి వేగం తో బైక్ నడుపుతూ అదుపు తప్పి మరణించాడని ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే ఆ వ్యక్తి గొం౦డ్రియాల గ్రామానికి చెందిన ఈద కరుణాకర్ అని, అతను ఏప్రిల్ 05 తేదీన మధ్యరాత్రి కోదాడ నుండి గొం౦డ్రియాల గ్రామానికి వెళుచుండగా మార్గంమధ్యలో అర్ధరాత్రి తమరబండ పాలెం గ్రామ శివారులో సుందరయ్య కాలనీకి సమీపాన వెళ్లేసరికి తను నడుపుతున్న మోటార్ సైకిల్ నెంబర్ ఇూ-20ఇూ-5947 ను అతివేగంగా, జాగ్రత్తగా నడపడం వల్ల వెలుతురు సరిగా లేక చీకట్లో రోడ్డు సరిగా కనపడకపోవడంతో తనంతట తానే రోడ్డు పక్కన ఉన్న పంట కాలువలో పడటం వలన తలకు బలమైన రక్త గాయాలై చనిపోయినాడు.



మృతుని అక్క ఆయన సిహెచ్ అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినది. మృతునికి భార్య ఉన్నదని ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.

# గోపాలమిత్రులుగా కాకుండా టెక్నీషియన్ గా పేరు మార్చాలి .. జిల్లా అధ్యక్షులు గోవిందు

**ఆలేరు ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**

డాక్టర్ పర్యవేక్షణలో పనిచేయడానికి రోజు గోవులను రక్షించడానికి నిరంతరం పనిచేస్తున్న గోపాల మిత్రుడుగా ఉన్న మమ్మల్ని టెక్నీషియన్ గా పేరు మార్పు చేయాలని జిల్లా అధ్యక్షులు వంగూరి గోవిందు సోమవారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా గోపాల మిత్రుల సంఘం ఆధ్వర్యంలో వెటర్నరీ మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు జానయ్య రమేషు లకు వినతి పత్రం అందజేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 1530 మంది ప్రభుత్వం ఇచ్చిన జీవో ఆర్టీ నెంబర్ 89 29 12 2025 ఆదేశాల ప్రకారం డాక్టర్ పర్యవేక్షణలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మాకు ఇచ్చే గౌరవ వేతనం 11050 లను పేరు మార్పు చేసి గవర్నమెంట్ కనీస వేతనంగా 24000 వేల రూపాయలతో పాటు మెడికల్ పాలసీ 10 లక్షలు చనిపోయిన కుటుంబానికి 5 లక్షలు సీనియార్టీకి ప్రకారం ఆఫీస్ సబైడ్నేట్ ఉద్యోగం ఇవ్వాలని వారు కోరారు. ఈ



సందర్భంగా అధికారులు ఈ విషయాన్ని సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కొమురయ్య, కుమారస్వామి ,శ్రీనివాస్ ,జంగయ్య ,మధు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

### రైతులకు మద్దతు ధర ఇవ్వాలి

### కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు మిల్లర్లు సహకరించాలి

### – జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్

### మహా తేజ రైస్ మిల్ ఆకస్మిక తనిఖీ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):**

జిల్లాలో రైతులు అమ్మే ధాన్యానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను వెంటనే చెల్లించాలని జిల్లా



కలెక్టర్ బి. చంద్రశేఖర్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. సోమవారంమిర్యాలగూడ పట్టణంలోని మహా తేజ రైస్ మిల్లునుఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గన్ని బ్యాగుల నిల్వ గదులను,బియ్యం నిల్వలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే దిగుమతి చేసుకుని, కొనుగోలు చేయాలని మిల్లర్లకు చెప్పారు. రైతులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లు అందరూ ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తూ, ధాన్యం కొనుగోలు





ప్రక్రియను సజావుగానిర్వహించాలని కోరారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి కనీసం రెండు నుండి మూడు రైస్ మిల్లులనుఅనుసంధానం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ సీజన్ ముగిసే వరకు మిల్లర్లు కలిసికట్టుగా పనిచేసి, ధాన్యం కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ఎటువంటి రాజీ ఉండదని ఆయన తెలిపారు. ఆయన వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, డి ఎం రామ్ పతి నాయక్, రైస్ మిల్లర్స్ బండారు కుశలయ్య, గౌరు శ్రీనివాస్,శ్రీరామ్, బాబి తదితరులు ఉన్నారు.



# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**ఆలేరు ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గంగేష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నరేందర్ ,వెంకటేష్ ,సంపత్ ,మహేందర్ ,సంపత్ ,హనుమంతు ,జాంగిర్ ,దశరథ ,రాజు ,సందీప్ ,కాశి, సత్యనారాయణ ,శాంతిరెడ్డి వీరేశం, భాస్కర్ పాల్గొన్నారు.

# వేసవిలో తీసుకోవాల్సిన చర్యలపై ఏప్రిల్ 10న సమీక్ష సమావేశం

**నాంపల్లి,ఏప్రిల్, 06 (ప్రజా జ్యోతి)**

:నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వేసవి కాలం దృష్ట్యా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై నాంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏప్రిల్ 10న సమీక్ష సమావేశం నిర్వహించినునట్లు సోమవారం మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ శర్మ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇట్టి సమావేశానికి మండల పరిధిలోని 32 గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, గ్రామ పంచాయతీ కార్యదర్శిలు, ఆర్ డబ్ల్యు సిబ్బంది, విద్యుత్ శాఖ లైన్మెన్లు, సూపర్వైజర్లు విధిగా హాజరు కావాలని తెలిపారు.

# కలెక్టర్ ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్

**ఆలేరు ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజాన బాలామణి భాస్కర్ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగు జయంతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం



అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు

# రబీ ధాన్యం సేకరణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రబీ ధాన్యం సేకరణ ప్రారంభమైనందున మండల ప్రత్యేక అధికారులు వారి మండలాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల





వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలలో యుద్ధ ప్రాతిపదికన టి- ఫైబర్ నెట్ వర్క్ ఏర్పాటు చేయడం పూర్తిచేయాలని అన్నారు. ఈ నెల 10న ఆయా శాఖలలో ఇంజనీరింగ్ అధికారుల ద్వారా చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, అందువల్ల సంబంధిత శాఖల అధికారులు వారి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలన్నారు. ఈనెల 14న నిర్వహించే డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అవగాహన కల్పించేందుకుగాను విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని, అలాగే వివిధ పథకాల కింద లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకాలపై ఈ వారంలో సోషల్ ఆడిట్ నిర్వహించాలని జెడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డిని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల ద్వారా ఫైళ్ళ నిర్వహణను ఈ- ఆఫీస్ ద్వారానే చేయాలని, ఇందుకు సంబంధించి తక్షణమే డిజిటల్ కీ తీసుకోవాలని, ప్రతి కార్యాలయ అధికారి ఫైల్ నిర్వహణకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు యూనిఫార్మ్స్ రానున్నందున మహిళా సంఘాలు, సెట్విన్ వంటి సంస్థల ద్వారా యూనిఫార్మ్స్ కుట్టించేందుకు సంసిద్ధంగా కావాలని మెప్మా పిడిని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు సంబంధించిన కేసుల నివేదికలను తక్షణమే సమర్పించాలని అన్నారు. రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభమైనందున నిర్దేశించిన కొనుగోలు కేంద్రాలకు అవసరమైన సామాగ్రి ముందే పంపిణీ చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, "ఓ ఆర్ ఎస్" పాకెట్లు ఉంచాలని, ధాన్యం కొనుగోలు సాఫీగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 61, ఇతర శాఖలకు 52 మొత్తం 113 ఫిర్యాదులు వచ్చాయి. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, డీఎఫ్ఓ రాజశేఖర్, దేవరకొండ , చండూర్ ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



**నూతనకల్... ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):**

నూతనకల్ మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం తాసిల్దార్ శ్రీనివాసరావుకు బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బిజెపి పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్ మాట్లాడుతూ మొక్కజొన్న పంట మండలంలో రైతులు ఎక్కువ సాగు చేశారని దూరప్రాంతాలకు వెళ్లి రైతులు అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు స్పందించి వెంటనే మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వారిని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చోరీకి ప్రయత్నిస్తూ పట్టుబడ్డ దొంగ

**ఆలేరు సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్**

**ఆలేరు ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**



దొంగతనం చేయడానికి ప్రయత్నిస్తూ ఒక్కసారిగా పట్టుబడ్డ దొంగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన గుంతకల్లుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. సోమవారం ఆలేరు సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అబ్బాస్ అలీ అనే వ్యక్తి సోమవారం సాయంత్రం సమయంలో భవాని జువాలెర్స్ షాపులో బంగారం కొనడానికి వచ్చి షాపు ఓనర్ సంపత్ చౌదరి తో మాటలతో మభ్యపెడుతూ రెండూ కమ్మలు బుట్టాలను దొంగిలించగా గమనించిన షాపు నిర్వాహకులు వెంబడించి పోలీసులకు పట్టించారు. కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నామని వారు తెలిపారు.

# సహాయ వంట మనిషి పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**చివ్వెంల ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

చివ్వెంల కేజీబీవీ పాఠశాలలో సహాయ వంట మనిషి పోస్టుకు ఆసక్తి గల మహిళల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చివ్వెంల ఎంఈఓ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ పోస్ట్ కు చివ్వెంల గ్రామస్తులు మాత్రమే అర్హులని తెలిపారు.ఆసక్తి గల మహిళలు బయోడేటా ఫామ్,ఏడవ తరగతి మార్కుల మెమో,ఆధార్ కార్డు జీరాక్స్,మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ నెల 11 లోగా కేజీబీవీ ఎస్ఓ ను సంప్రదించి తమ దరఖాస్తులను అందజేయాలని తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నాంపల్లి,ఏప్రిల్,06(ప్రజా జ్యోతి):మండలంలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన పొలగోని ధనంజయ గౌడ్ అనారోగ్యం కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫ్ఫార్ 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, గొర్ల అంజయ్య , మాద రమేష్,షేక్ జానీ, షేక్ హుస్సేన్,పల్లే క్షేత్రయ్య,మేకల రాజు, మాద వెంకటేష్ , కామల్ల బాబు,ఆక నరసింహ, యాదయ్య, దాసరి చంద్రయ్య, రాచకొండ జంగయ్య, మేకల శ్రీకాంత్, కొండలు, చాంద్ పాషా, హుస్సేన్, మొర నర్సమ్మ, కొన్రెడ్డి రాములు, మారయ్య, శ్రీశైలం, బొడ్డోజు మురళి, పరిపూర్ణాచారీ,గొర్ల సత్తి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం అజిత్ జోగి కుమారుడికి జీవిత ఖైదు

ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి అజిత్ జోగి కుమారుడు అమిత్ జోగికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 21 ఏళ్ల నాటి రామావతార్ జగ్గీ హత్య కేసులో ఆయన్ను దోషిగా తేల్చిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు జీవిత ఖైదు విధించింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన నిర్దోషి తీర్పును కొట్టివేస్తూ ఈ సంచలన తీర్పును వెలువరించింది. అయితే, హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ అమిత్ జోగి సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2003 జూన్ 4న రాయ్‌పూర్‌లో ఎన్సీపీ నేత రామావతార్ జగ్గీ హత్యకు గురయ్యారు. అప్పట్లో అమిత్ జోగి తండ్రి అజిత్ జోగి ముఖ్యమంత్రిగా ఉన్నారు. శాసనసభ ఎన్నికలకు ముందు జరిగిన ఈ హత్య, రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ఈ కేసులో 2007లో ట్రయల్ కోర్టు, సాక్ష్యాలు సరిగా లేవంటూ అమిత్ జోగిని నిర్దోషిగా విడుదల చేసింది. దీనిపై సీబీఐ పట్టువదలకుండా న్యాయపోరాటం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో కేసును పునర్విచారించిన హైకోర్టు, మార్చి 2న అమిత్ జోగిని దోషిగా తేల్చింది. "ఈ హత్య కుట్రకు అమిత్ జోగినే సూత్రధారి. అప్పటి ముఖ్యమంత్రి కుమారుడిగా ఆయన తన హోదాను ఉపయోగించుకున్నారు"

# యథా రాజా తథా ప్రజా అని నోముల భగత్ సంచలన వ్యాఖ్యలు

## ప్రభుత్వ ప్రకృతి సంపదను కొల్లగొడుతు న్నారని ఆరోపణలు

## తక్షణమే అరికట్టకపోతే ఉద్యమం తప్పదు

## నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**నాగార్జునసాగర్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు,ఇసుక మాఫియా,పేకాట స్థావరాలు రాజ్యమేలుతున్నాయని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు,సోమవారం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అవినీతి మితిమీరిందని భగత్ విమర్శించారు. యథా రాజా తథా ప్రజా అన్నట్లుగా సాగర్ నియోజకవర్గంలో అధికార నేతల ఆగడాలు సాగుతున్నాయిఅని ఆయన మండిపడ్డారు,గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవ ర్గంలో ఇసుక దందా బహిరంగంగా సాగుతోం దన్నారు,ప్రకృతి సంపద దోపిడీకి గురవుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు,నియోజకవర్గంలో పేకాట విచ్చలవిడిగా నడుస్తున్నాయని,ఇవి స్థానిక నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయని విమర్శించారు.యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి విక్రయాలు,బెట్టింగ్‌లు యథేచ్ఛగా సాగుతున్నాయని,అధికార పార్టీ అండదండలతోనే



కొనసాగుతున్నట్లు ఆయన అన్నారు,అధికార పార్టీ అవినీతి పాలనకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ దందాలను తక్షణమే అరికట్టకపోతే,బిఆర్ఎస్ శ్రేణులు ప్రజల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీపీ సలహాదారులు సుందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రమేష్ జి, వార్డు ఇంచార్జులు మహమ్మద్ గని,సయ్యద్ ముక్సుద్,బత్తుల శేఖర్ బాబు,కోడ విజయ్, మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రం,అర్జున్ నాయక్,శివ,మహేష్ నాయక్, మన్సూర్,నజీర్,రవి,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూలే జయంతి ఉత్సవాలు నిర్వహణ

**మున్సిపాలిటీ చైర్మన్ తంగెళ్ల పల్లి శ్రీవాణి**



భువనగిరి,ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి)మహాత్మ,జ్యోతిరావు పూలే జయంతి,సందర్భంగా స్థానిక జగదేవ్ పూర్ చౌరస్తాలో గల పూలే,విగ్రహం దగ్గర ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్. బీసీ,సంఘాల నాయకుల వినతి మేరకు మరియు ఎమ్మెల్యే కుంభశీ అనిల్ కుమార్ రెడ్డి,ఆదేశా నుసారం,ఈసారిమహాత్మ పూలే విగ్రహం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.అదే విధంగా మహాత్ముల జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వ హించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్,కౌన్సిలర్లు లాయక్ అహ్మద్,సీనియర్ నాయకులు బెండలాల రాజ్, పిట్టల బాలరాజ్, బెండ శ్రీకాంత్ పడిగెల ప్రదీప్ కరుణాకర్,కూర శివ కుమార్ సాల్వేరు ఉపేందర్ బీసీ సంఘం,అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి, సాబాకర్ వెంకటేష్,బాలరాజ్, మెరుగు మధు,మాటూరి అశోక్ మరియు,నాయకులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

**హాలియా,ఏప్రిల్6(ప్రజా జ్యోతి)**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మలిదశ ఉద్యమకారులు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మలిదశ ఉద్యమ సమయంలో తమపై నమోదైన కేసులను రద్దు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యమకారులు పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం నిరుద్యోగులకు పింఛన్ గుర్తింపు కార్డులు అందజేయాలని కోరారు.రాష్ట్ర అవతరణ దినోత్సవానికి ముందే ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో



వర్ర వెంకటరెడ్డి, గోపిశెట్టి నరసింహ,కమతం జగదీశ్వర్ రెడ్డి,వశికర్ల వినయ్ రెడ్డి,ఎడారి రాము,వద్ది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గుంటక మధుసూదన్ రెడ్డి,రావులపాటి ఎల్లయ్య,కోనేటి శ్రీనివాస్,వర్ర రామకృష్ణారెడ్డి,షేక్ జావిద్ పాల్గొన్నారు.

# ఈ నెలాఖరులోగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, కలెక్టర్ చంద్రశేఖర్**

## మరమ్మతుల పూర్తి చేసి పంపిణీకి సిద్ధం చేయాలంటూ అధికారులకు ఆదేశాలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):**





ఈ నెలాఖరులోగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ అర్), జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ లు అన్నారు.సోమవారంమిర్యాలగూడ పట్టణంలోని వెంకటాద్రిపాలెం శివారులో నిర్మించి, పంపిణీకి నోచుకోక శిథిలావస్థకు చేరువవుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల పనుల పురోగతిని సమీక్షించారు.పరిశీలన సందర్భంగా మిగిలి ఉన్న అన్ని పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, ప్లంబింగ్ పనులు, టాయిలెట్లు, కిచెన్ ఏర్పాట్లు, రోడ్లు మరియు డ్రైనేజ్ వంటి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.ఇళ్లన్నీ పూర్తిస్థాయిలో సిద్ధం చేసి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. లబ్ధిదారులకునాణ్యమైన వసతులు కల్పించడంలో ఎటువంటి రాజీ ఉండకూడదని తెలిపారు.వారివెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా గృహ నిర్మాణశాఖ పిడి రాజ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# బ్రహ్మనాయుడి చాపకూడు సిద్ధాంతం స్ఫూర్తిగా... సన్న బియ్యంతో సహపంక్తి భోజనం

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ వినూత్న ప్రోగ్రాం

## లబ్ధిదారులకు 2.55 కోట్ల చెక్కుల పంపిణీ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):**

చాపకూడుతో సమానత్వం చాటిన పలనాటి బ్రహ్మనాయుడి సిద్ధాంతం స్ఫూర్తిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) సన్న బియ్యంతో,పేదలతో, అధికారులు, ప్రజాప్రతినిధులతో సహపంక్తి భోజనం చేసి అందరం ఒకటే అనే భావన కల్పించేలా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.










రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి సోమవారం ఈ వినూత్న కార్యక్రమాలను నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా ఎంపికైన సర్పంచులు,ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున క్యాంపు కార్యాలయానికి చేరుకుని పండుగ వాతావరణంలో సన్న బియ్యంవార్షికోత్సవ వేడుకలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముందుగా 2.55 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే సంక్షేమం అని రేవంత్ రెడ్డి ప్రజా పాలన నిరూపిస్తుంద న్నారు. ప్రకటించిన ఆరు గ్యారెంటీ లతోపాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలను గుర్తిస్తూ పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందాలని కోరారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఏడాదికాలంగా సామాజిక సమానత్వం పాటిస్తూ పేదలందరికీ ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారుల కృషిని, ప్రజల సహకారాన్ని ఈ సందర్భంగా వారు కొనియాడారు. అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ లభ్యదారులు సామాన్య ప్రజల మధ్య కూర్చుని సహపంక్తి భోజనం చేయడం అందరిని ఆకట్టుకుంది. రాబోయే రోజుల్లో మిర్యాలగూడను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే బిఎల్ఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, మిర్యాలగూడ తహసీల్దార్ పి. శ్రీనివాసులు, ఆర్ ఐ ఠాగూర్ రామకృష్ణ,సిఐ లు నాగభూషణరావు, జై సోమ నరసయ్య, పి నాగ దుర్గాప్రసాద్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# పేదల భూములు లాక్కుంటే ఉద్యమం తప్పదు

**పోలీస్ బెటాలియన్ ఏర్పాటు రద్దు చేయాలి**

**255 సర్వే నెంబర్ భూమిని పరిశీలించిన సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ బృందం**

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి) : పేదలకు కేటాయించిన భూములను ప్రభుత్వం లాక్కుంటే ఉద్యమం తప్పదని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పోలీస్ బెటాలియన్ ప్రభుత్వం కేటాయించాలనుకుంటున్న 255 సర్వే నెంబర్ భూమిని సిపిఎం ఆధ్వర్యంలోని బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ 60, 70 ఏళ్లుగా 255 సర్వే నెంబర్



లోని ప్రభుత్వ భూమిలో సాగు చేసుకుంటున్నా రైతులకు పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాళ్లు రప్పలతో కూడిన భూమిని చదును చేసుకొని వ్యవసాయం చేస్తున్న రైతులకు నష్టం చేసే విధంగా ఆ భూమిని పోలీస్ బెటాలియన్ ఏర్పాటు కు కేటాయించడం పట్ల తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన భూములకు రిజిస్ట్రేషన్ రద్దు చేయడం, నిషేధిత జాబితాలో ఆ భూములను చేర్చడం సరైందికాదన్నారు. ప్రభుత్వానికి పెట్టుబడిదారుల పై ఉన్న ప్రేమ వ్యవసాయ రైతులపై లేదన్నారు. ఎన్నికలకు ముందు అందరికీ పట్టాలి ఇస్తామని పోలీస్ పెట్టాలి అన్న ఇతర ప్రాంతాలకు పంపిస్తా మని చెప్పిన స్థానిక రాజగోపాల్ రెడ్డి, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి లు తక్షణం శ్రద్ధ తీసుకొని పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పేద రైతులతో కలిసి సిపిఎం పార్టీ ఉద్యమిస్తుందని జహంగీర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుంటూరు శ్రీనివాస చారి, సిపిఎం మండల కార్యదర్శి దూడ యాదిరెడ్డి, సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి దొంతగాని పెద్దులు, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ముత్యాలు, మండల నాయకులు చింతకాయల నరసింహ ,రాచకొండ కృష్ణ ,శంకరయ్య, రాచకొండ సాలమ్మ, రైతు సంఘం మండల కార్యదర్శి కొమ్ము మల్లేశం, చెరుకుపల్లి నరసింహ ఉడత గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నూతనకల్..ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):**

బిజెపి ప్రభుత్వ పాలనలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాపా రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బిజెపి జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవినీతి రహిత పాలనను అందిస్తుందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మద్ది సంజీవరెడ్డి మారగాని ముత్తయ్య మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాతంగి వెంకన్న జక్కుల ఉప్పలయ్య బత్తిని లక్ష్మయ్య బూడిద మురళి కప్పల సత్యం తదితరులు ఉన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి: తహసిల్దార్ శ్రీనివాసరావు

**నూతనకల్... ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు.. సోమవారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో వివో ఏ లకు పిఏసిఎస్ సిబ్బందికి సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం కల్పించే మద్దతు ధర మద్దతు ధర పొందాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత ఏపిఎం వెంకట్ రెడ్డి వీవోఏలు పి ఎస్ ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# మర్యాదపూర్వకంగా డిజిపిని కలిసిన మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్



**భువనగిరి,ఏప్రిల్ 6**

(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర (డి జి పి)డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్,ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతు ప్రభు త్వానికి,మరియు పోలీ సులకు,మీడియా సహకారం అందించాలని సమాజం లొ మీడియా పాత్ర చాలా కీలకమని ఎల్లప్పుడు ప్రజలతో మమేకమై ఉండాలని అన్నారు.

## మూసీకి గోదావరి జలాలే మార్గం... కాలుష్యంపై చర్యలేకుండా ప్రక్షాళన ఎలా?

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)

మూసీ నది కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్న రైతులు, కూలీలు, వృత్తిదారులకు గోదావరి జలాలే శాశ్వత పరిష్కారమని అఖిల భారత రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా 3వ మహాసభలు భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పరిశ్రమలు రసాయనాలను మూసీలో కలుపుతున్న నేపథ్యంలో వాటిపై చర్యలు తీసుకోకుండా ప్రక్షాళన సాధ్యం కాదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సుందరీకరణపై చూపుతున్న శ్రద్ధను కాలుష్య నివారణపై చూపాలని కోరారు. మూసీ కాలుష్యం వల్ల ప్రజలు వివిధ వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈటీపీలు ఏర్పాటు చేసి కాలుష్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. గోదావరి జలాల మళ్లింపుతో మూసీ పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, దీనికోసం ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రైతు సంఘం



సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సీనియర్ న్యాయవాది కొత్త బుచ్చిరెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, రైతు సంఘం జిల్లా నాయకులు పగిళ్ల లింగారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు దుబ్బాక జగన్, అందెల జ్యోతి, నెల్లికంటి జంగయ్య, వడ్డేపల్లి యాదగిరి, సామజంగారెడ్డి, బోయపల్లి పుష్పలత, నోముల కృష్ణారెడ్డి, కోట అశోక్, బుగ్గ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):రైతులు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది,వైస్ చైర్మన్ షఫీ ఉల్లా అన్నారు.సోమవారం రాంకోటి తండాలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారితో కలిసి





మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి, వెంకటి శేఖర్ రెడ్డి, భూక్య జ్యోతి లింగనాయక్, నాయకులు కోతి గోపాల్ రెడ్డి, పందిరి మల్లేష్ గౌడ్, దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి,గుణగంటి సతీష్, చింతమల్ల రమేష్, చెంచల నిఖిల్ నాయుడు,నాగెల్లి అరుణ్ కుమార్,జిల్లా కోఆర్డినేటర్ రమేష్ నాయక్,టీఎంసీ శ్వేత,సిఓ సువర్ణ,సిఓ ఉమా,ఐకెపి నిర్వాహకులు చిలకమ్మ,లక్ష్మి,శైలజ,వార్డు ఇన్చార్జ్ వాజిదు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి నుండి ఉచితంగా 'పెరుగుఅన్నం'పంపిణీ

## వేసవి తాపం ఆకలి తీర్చేందుకు బి ఎల్ ఆర్ ఫౌండేషన్ ప్రోగ్రాం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):**

వేసవిలో ప్రజల తాపం... ఆకలి బాధ తీర్చేందుకు బి ఎల్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా పెరుగు అన్నం ఉచితంగా పంపిణీ చేసేందుకు కార్యక్రమం రూపొందించామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )తెలిపారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పనులపై నిత్యం వివిధ ప్రాంతాల నుండి మిర్యాలగూడ కు వచ్చే వేలాది ప్రజల వేసవి తాపాన్ని, ఆకలి బాధను తీర్చేందుకు స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో పెరుగన్నం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 14 అంబేద్కర్ జయంతి నుండి జూన్ రెండో తారీకు వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సామాజిక సేవకుడిగా తన ప్రస్థానం మొదలుపెట్టిన నాటి నుండి ప్రతి ఏటా వేసవిలో తమ బి ఎల్ ఆర్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించే వారమని, రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కొద్దిగా గ్యాప్ వచ్చినప్పటికీ, తిరిగి భారత రాజ్యాంగ ప్రదాత అంబేద్కర్ జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని మొదలుపెట్టినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# జూలూరులో మెగా హెల్త్ క్యాంప్... 126 మందికి వైద్య సేవలు



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)

మండలంలోని జూలూరు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఎయిమ్స్ బీబీనగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 126 మందికి వైద్య పరీక్షలు చేశారు. టిబి అనుమానిత లక్షణాలు గల 115 మందికి ఎక్స్‌రేలు, 8 మందికి తెమడ పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ కాసుల అంజయ్య, ఉపసర్పంచ్ దాసరి నరసింహ శిబిరాన్ని ప్రారంభించారు. మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి, వైద్య సిబ్బంది, టిబి అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దోనూరు లక్ష్మమ్మ ఆశయాలను సాధిద్దాం

## సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

సంస్థాన్ నారాయణపురం,

ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి) : సిపిఎం నాయకురాలు దోనూరు లక్ష్మమ్మ ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకువెళ్లాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ మాజీ సర్పంచ్ సిపిఎం ఉద్యమకారుడు దోనూరు రత్నారెడ్డి సతీమణి లక్ష్మమ్మ సోమవారం మృతి చెందారు. ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి జహంగీర్ తోపాటు పలువురు నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భార్య భర్తలు దోనూరు రత్నారెడ్డి లక్ష్మమ్మను సిపిఎం పార్టీలో ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించారు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో, రైతు కూలీల సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో ముందున్నారని తెలిపారు. అనేక ఉద్యమాలను నిర్వహించిన చరిత్ర వారికి ఉందన్నారు. ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీని పటిష్టం చేయడంలో రత్నారెడ్డి లక్ష్మమ్మల పాత్ర మరువలేదని కొనియాడారు. ఆమె ఆశ యాలను ముందుకు తీసుకువెళ్లడానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యు డు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి దూడ యాదిరెడ్డి, నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, దోనూరు నర్సిరెడ్డి, దొంతగోని పెద్దలు, రైతు సంఘం మండల కార్యదర్శి కొమ్ము మల్లేశం, కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరప్ప, ఉపసర్పంచ్ రాచకొండ సాలమ్మ, సిపిఎం నాయకులు రాచకొండ కృష్ణ, ఉడత గాలయ్య, రొమ్ముల వెంకటేష్ ,రొమ్ముల సత్తయ్య, అనంతుల నరసింహ, గాజుల అంజయ్య, శివ శెట్టి లాలయ్య ,గణం సత్తయ్య, నీళ్ల అంజయ్య, లక్ష్మారెడ్డి, శేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాత్రికి రాత్రే పొలంలో శివలింగం దర్శనం

## – ఆశ్చర్యానికి గురైన కొయ్యలగూడెం ప్రజలు

## – మంగళవాయిద్యాల మధ్య రామాలయానికి తరలింపు





చౌటుప్పల్, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి): చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామ శివారులో వ్యవసాయ పొలంలో శివలింగం ప్రత్యక్షమవడం స్థానికంగా కలకలం రేపింది. సోమవారం ఉదయం పనుల నిమిత్తం పొలాలకు వెళ్లిన రైతులు అక్కడ శివలింగాన్ని గమనించి ఆశ్చర్యానికి గురయ్యారు. నిన్నటివరకు ఖాళీగా ఉన్న ప్రదేశంలో ఒక్కసారిగా విగ్రహం కనిపించడంతో గ్రామంలో చర్చనీయాంశమైంది. వార్త తెలిసిన వెంటనే గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని పూజలు నిర్వహించారు. మహిళలు పసుపు, కుంకుమలతో శివలింగాన్ని అలంకరించి దీపాలు వెలిగించారు. హరహర మహాదేవ నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. కొద్ది సేపట్లోనే ఆ వ్యవసాయ క్షేత్రం భక్తి వాతావరణంతో కళకళలాడింది. ఇంతకు ముందు అక్కడ ఎటువంటి విగ్రహం లేదని స్థానిక రైతులు చెబుతుండటంతో, ఇది ఎలా వచ్చిందన్నదానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరో బయట ప్రాంతం నుంచి తీసుకువచ్చి ఉంచి ఉండవచ్చని కొందరు భావిస్తున్నారు. అనంతరం గ్రామ పెద్దలు, యువకులు కలిసి శివలింగాన్ని మంగళవాయిద్యాల మధ్య ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకువచ్చారు. అనంతరం స్థానిక రామాలయంలో వేద మంత్రోచ్ఛారణల నడుమ భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. ప్రస్తుతం ఈ ఘటన పరిసర ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది

# రైతుల ఆందోళన....

## -పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో ఎరువుల కొరత ఏర్పడుతుందని ప్రచారం

## -వచ్చే వానాకాలానికి ఇప్పుడే ఎరువులు కొంటున్న కొందరు రైతులు

## -గతేడాది యూరియా వెతల అనుభవంతో ముందస్తుగా అప్రమత్తత



నిడమానూరు, ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి): పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధర రైతులకు దడ పుట్టిస్తోంది. ఏడాది కాలంగా యూరియా కొరత కూడా వేధిస్తోంది. వీటికి తోడు పశ్చిమాసి యాలో యుద్ధం నేపథ్యంలో ఎరువుల కొరత ఏర్ప డుతుందని, ధర రెట్టింపు అవుతుందనే ప్రచారం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఎరువుల తయారీకి అవసరమయ్యే ముడిసరుకు రవాణా కూడా ఆగిపోయింది. కొన్నిరకాల ఎరువుల దిగుమతులు కూడా నిలిచిపోయాయి. దీంతో పలువురు రైతులు వచ్చే వానాకాలం సీజను అవసరమైన ఎరువుల కోసం ఇప్పటి నుంచే వెతుకులాట ప్రారంభించారు.

### -మూడు నెలల ముందే కొంటున్న రైతులు

వానాకాలం సీజన్ ఆరంభానికి ఇంకా మూడు నెలలు సమయముంది. యాసంగి పంటలు చేతికి కూడా రాలేదు. ఎరువుల కొరత వస్తుందనే ప్రచారంతో రైతులు అప్రమత్తమవుతున్నారు. అప్పులు చేసి మరీ ఎరువులు కొనుక్కునేందుకు సిద్ధమవుతున్నారు. వానాకాలం పంటలకు అవసరమయ్యే ఎరువుల్లో కనీసం సగభాగమైన ముందుగా సిద్ధం చేసు కోవాలని భావిస్తున్నారు. జిల్లాలోని కొన్ని ప్రాం తాల్లో కాంప్లెక్స్ ఎరువులను కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకుంటున్నారు. ఇప్పటికే డీఏపీ, 20:20:13, పోటాష్ వంటి కాంప్లెక్స్ ఎరువుల ధరలకు రెక్కలొచ్చాయి. 14:35:14, 28:28:0,10:26:26 వంటి ఎరువుల ధరలు బస్తా రూ. 2,150కు చేరింది. ఇంకా బస్తాకు రూ.500 నుంచి రూ.800 వరకు పెరుగుతాయని ప్రచారం సాగుతోంది. దీంతో రైతులు ముందస్తుగా ఎరువులు కొనుగోలు చేస్తుండగా, ఇదే అదునుగా కొందరు వ్యాపా రులు రైతుల అవసరాలను సొమ్ము చేసుకుంటున్నారు. ఎరువులను బ్లాక్ లో విక్రయించేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

### -గత వానాకాలం సీజన్ అంతా ఇక్కట్లే

గతేడాది వానాకాలం సీజన్ లో యూరియా దొరకక రైతులు రోజుల తరబడి ఎరువుల దుకాణాల వద్ద, పీఏసీఎస్ గోదాంల వద్ద బారులుదీరారు. రూ 267 ఉన్న యూరియా బస్తాను రూ.500 చెల్లించి బ్లాక్ లో కొనుకున్నారు. కొందరు రైతులు యూరియా దొరకక కాంప్లెక్స్ ఎరువులనే పంటలకు వేసుకున్నారు. రైతుల ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం యాసంగిలో యూరియా విక్రయాలకు ఫర్టిలైజర్ యాప్ను అందుబాటులోకి తీసుకువచ్చింది. యాప్లో బుక్ చేసుకున్నా ప్రైవేటు డీలర్లు యూరియాను ఎక్కువ ధరలకు విక్రయించారు. నెల రోజులుగా యూరియా సరఫరా కూడా నిలిచిపో యింది. దీంతో రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. కొందరు రైతులు పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి తెచ్చుకుంటున్నారు. ఆ రాష్ట్రాల్లో ఫర్టిలైజర్ యాప్ల లేకపోవటంతో అక్కడి ప్రైవేటు డీలర్లు ఎక్కువ ధరలకు జిల్లా రైతులకు విక్రయిస్తున్నారు. ఇప్పుడే ఈ పరిస్థితి ఉంటే సీజన్లో ఇంకేలాంటి పరిస్థితి ఏర్పడుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.



# చిట్యాల తహసీల్దార్‌గా ఎం. విజయ్ కుమార్

చిట్యాల ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలానికి నూతన తహసీల్దార్‌గా ఎం. విజయ్ కుమార్ సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూ విభాగంలో బాధ్యతలు నిర్వహించిన ఆయన, ప్రభుత్వ బదిలీల్లో భాగంగా చిట్యాల మండలానికి నియమితులయ్యారు.



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్‌కు చిట్యాల డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి పూలమొక్కను అందజేసి ఘనంగా స్వాగతం




పలికారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందుబాటులోకి తీసుకువస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని, సిబ్బంది సమన్వయంతో మండల అభివృద్ధికి సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు ?ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, ఆయా విభాగాల ప్రతినిధులు పాల్గొని నూతన తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బంజారా నాయకులతో కల్వకుంట్ల కవిత భేటీ.. మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి..

హైదరాబాద్:

ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా నేడు (సోమవారం) బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాదపూర్వకంగా వారితో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజల ఆరోగ్యం భద్రతకు విఘాతం కలిగించే చర్యలు సహించం

### నిబంధనల తిక్రమించిన ఇటుక బట్టీల పై చర్యలు తప్పవు

### ఇటుక బట్టీల వల్ల దుమ్ము, ధూళి తో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి

### – జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్





**మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):**

ఇటుక బట్టీల వల్ల ప్రజల ఆరోగ్యం, భద్రతకు విఘాతం కలిగించే చర్యలనుసహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు.మిర్యాలగూడ పట్టణం పరిసరాల్లో నిర్వహించే ఇటుక బట్టీల వల్ల దుమ్ము, ధూళి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రజల అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )తో కలిసి ఆకస్మికంగా ఇటుక బట్టీలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇటుక బట్టీ యజమాను లతో మాట్లాడుతూ తగిన లైసెన్స్ ఉందా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం చర్యలు చేపట్టారా లేదా అనే విషయం అడిగి తెలుసుకున్నారు. లేబర్ యాక్ట్ ప్రకారం కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నారా లేదా అనే అంశాన్ని తెలుసుకున్నారు. బాల కార్మికులను నియమించుకోవద్దంటూ తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించడం సహించమని హెచ్చరించారు. కాలుష్య నియంత్రణ నిబంధనలు తప్పనిసరిగాపాటించాలని స్పష్టం చేశారు.ఆయన వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# 6 గ్యారెంటీలు అమలు చేయలే నీ రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయాలి

### ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న దీ=హా కార్యకర్తలను తొక్కిపట్టి నారా తీస్తామని బెదిరింపులకు

### బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం

**మునుగోడు, ఏప్రిల్,06, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల దీ=హా పార్టీ కార్యాలయంలో విలేఖరి సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షు మందుల సత్యం మాట్లాడుతూ--- ఎలక్షన్ల సమయంలో ఉదయ సముద్రం ప్రాజెక్ట్ నుండి మునుగోడు మండలానికి కాలువ పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తానని స్వంత డబ్బులతోనే చేస్తానని హామీ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి ఇప్పటివరకు ఆ పనులు పూర్తి చేయకపోవడం దురదృష్టకరం అన్నారు. రైతుల పక్షాన నిలబడి ప్రశ్నిస్తున్న దీ=హా కార్యకర్తలను బెదిరిస్తూ, తొక్కిపట్టి నారా తీస్తామని హెచ్చరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మునుగోడును అభివృద్ధి చేయలేని రాజగోపాల్ రెడ్డిరాజీనామా చేయాలిఉదయ సముద్రం శివన్నగూడెం ప్రాజెక్ట్ నుండి మునుగోడుకు నీళ్లు అందించలేని రాజ గోపాల్ రెడ్డి రాజీనామా చేయాలిమండిపడ్డారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, మండల నాయకులు మదనబోయిన పరమేష్ యాదవ్, సర్పంచ్ నన్నూరి భూపతి రెడ్డి, సర్పంచ్ పొలగొని సైదులు గౌడ్, సర్పంచ్ గజ్జల బాలరాజ్, సర్పంచ్ జంగిలి సాంబయ్య, నల్గొండ అంజి మారగోని అంజయ్య, పందుల రవి, దెందే మల్లేష్, లింగస్వామి, జిట్టగొని మల్లేష్, గుర్రాల సురేష్, లోకేష్, కరుణాకర్, పందుల సురేష్, రాంబాబు, యాదగిరి, నరసింహ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

